Regd. No. H. NL 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

ఏడు ప్రతి 50 పైసలు

శుక్రవారం 11-5-1979

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 18

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలు విక్రయించబడును.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - నిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్

Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు

దస్తావేజులు, మార్కులిస్టులు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో వగైరా గ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

# బ్రహ్మానందరెడ్డి వర్గంలో కూడా తూటు!

## రోశయ్యగారిచేతికి పదవి, నోటికి తాళం!

( మా రాజకీయ పరిశీలకుడు )

కౌన్సిల్‌లో ప్రతిపక్షనాయకుడు శ్రీ కొంజేటి రోశయ్య అంతపని చేస్తాడా అని గతవారం అన్నాము. తనవర్గంవారందరితోటి ఇందిరా కాంగ్రెస్‌లో చేరుతాడుకాని, ఒక్కడుగా దూరడనే అభిప్రాయం వెలిబుచ్చాము. పదవి ముందు ప్రమాణాలు బలాదూర్ అని, అవకాశవాదానికి దాసోహమనడంలో తానూ మినహాయింపుకాదని రోశయ్యకూడా రుజువుచేసుకున్నాడు. వెంగళరావు చేరికతో నిమిత్తంలేకుండా ఆయనొక్కడే ఇందిరా కాంగ్రెస్‌లో చేరాడు.

వెంగళరావు వర్గంలోనేకాదు, బ్రహ్మానందరెడ్డి వర్గంలోకూడా తూటు పడినట్లు ఈవారం విశేషవార్త. ఆవర్గంలోని ఒక ప్రముఖుడు ఇందిరా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు, మంత్రికాబోతున్నట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అంటే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు, వ్రేళ్ల మీద లెక్కించదగిన కొద్దిమంది నాయకులను మినహాయిస్తే, స్వర్ణసింగ్ కాంగ్రెస్ లు ప్తమైనట్లే భావించవచ్చునన్నమాట.

మంత్రివర్గంనుండి ఏడుగురు మంత్రులు తొలగింపబడడమనేది ఎవ్వరికీ ఆశ్చర్యాన్ని కల్గించలేదు. ఆరునెలల నుండి అనుకోబడుతున్నవారే ఇంటికిపంపబడ్డారు. కాని ఆరోజు (7 తేది) జరుగుతుందని వూహించినట్లులేదు. ఆ ఖరుకు ముఖ్యమంత్రి ముఖ్యులకుకూడా తెలిసినట్లులేదు. పదవులు పోవడం కాదుకాని, పాపం కొందరు మంత్రులు ఆ అవమానాన్ని రాష్ట్రం వెలుపల పొందవలసిరావడమే దురదృష్టకరం.

తొలగింపు అనేది ఈ ఏడుగురితోనే సరిపోతుందా, ఇంకొక జాబితా ఏమైనా తయారీలో వుందా అనేది తెలియడంలేదు. తొలగింపబడేవారి జాబితాలో ప్రచారంలో వుండిన కనీసం ఇద్దరు ముగ్గురు కదిలించబడలేదు. అందువల్లనే తొలగింపు జాబితాలో ఇది మొదటిదేమోననే అనుమానం కల్గుతున్నది.

క్రొత్తమంత్రుల ప్రమాణ స్వీకారానికి ఆంధ్రపత్రిక రాజకీయవార్తా సిద్ధాంతి ముక్తి శర్మ వైశాఖశుద్ధ త్రయోదశి ముహూర్తం పెట్టాడుకాని, అది జరగలేదు. పత్రికలు కాబోయే మంత్రులంటూ పేర్లు, బొమ్మలు బ్రహ్మాండంగా ప్రకటించాయి కాని, ఆఖరుకు వెనక్కుపోయింది. పత్రికలం డోహాకందని సమయంలో హఠాత్తుగా చేయడం ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గారికి సరదాగా వున్నట్లుంది. తొలగింపులో, భర్తీలో ఆయన ఆ సరదా తీర్చుకున్నారు.

క్రొత్తమంత్రుల నియామకానికి ఒకనెల జరిగినా ఆశ్చర్యంలేదని విషయజ్ఞులంటున్నారు. మిగిలిన మంత్రుల మధ్య శాఖల సర్దుబాటునుబట్టి కొత్త మంత్రుల నియామకం ఆలస్యమవుతుందనే నమ్మవలసి వస్తున్నది. ఇంత ఆలస్యం జరగడానికి కారణమేమిటంటే, ఇదమిత్థంగా ఎవ్వరూ చెప్పలేకున్నారు. ఇందిరా గాంధీతో సంప్రదించవలసి వున్నందువల్లనా? ఆమె అనుమతితోనే ఏడుమంది మంత్రులను తొలగించినట్లు ముఖ్యమంత్రే ప్రకటించుకున్నారు. తొలగింపుతోటి భర్తీ సంగతి మాట్లాడకుండా వుంటారా? వేరువేరుగా సంప్రదించడానికి, సమ్మతి పొందడానికి అవి రెండు సమస్యలుకావు. అందువల్ల అది కారణంకాదు. ఆయినా 18 తేది ఢిల్లీ ప్రదర్శనకు పోతున్నారుకాబట్టి అప్పుడైనా సంప్రదించవచ్చు. కొత్తవారి నియామకానికి అదే అడ్డంకి అయితే, వారం రోజుల్లో అది తొలగిపోవచ్చు. కాని ఇంకా ఎక్కువ వ్యవధి పడుతుందంటున్నారు. దీనికి కారణం ఏమిగా వుంటుంది? తొలగింపు పర్యవసానంగా ఏర్పడే పరిస్థితులను అంచనా వేసుకొని, దాన్నిబట్టి కొత్తవారిని నియమించుకోవాలనుకునేది ముఖ్యమంత్రి ఆలోచనగా వుంటుందా? కాంగ్రెస్ నుండి ఒకనాయకుడ్ని లాక్కుతున్నాము; రెండవ వారి చేరికకు వేచివుండవలసిన అవసరం కలిగిందా? అనమ్మ తివాదులను మంత్రి

—కొనసా 7వ పేజీలో

మంత్రుల తొలగింపు జరిగింది- భర్తీఎప్పుడు?

PHONE: 1843

M.B.,B.S
ENTRANCE

Admissions from : 15-5-79

Classes from : 4-6-79

RAJU
TUTORIALS

H. O. Chakali Street, NELLORE.
Branch: Opp: Fish Market, NELLORE.

తీయ తేనియ రుచుల
నేతిమిఠాయిలు
హిమగిరి చల్లదనాల
శీతల పానీయాలు

శుభకార్యాలలో
స్వీట్సు సప్లై
గ్రీష్మతాపంలో
కూల్ డ్రింక్స్ సర్వింగ్

తుదిమెరుగులు దిద్దుకొని
త్వరలో ప్రారంభంకానున్న
హోటల్ మురళీకృష్ణావారి
మిఠాయి మకుటం

మురళీకృష్ణా భవన్
స్వీట్సు, సావరీస్, కూల్‌డ్రింక్స్ హౌస్
మద్రాసుబస్టాండు - నెల్లూరు.

# గాలిలో దీపాలు

కథానిక ★ శ్రీ మధురాంతకం రాజారామ్

[ కిందటివారం కొరవ ]

ఉద్యోగ విరమణ చేసిన తర్వాత సంసారం సాఫీగా సాగిపోవడంకోసం ఆయనకున్న వెసులుబాట్లేమిటో నాకు అంతుపట్టడంలేదు. చనువు దొరకడంతో మెల్లగా ఆ విషయం కదిపి చూచాను. అంతర్ముఖులైపోయినట్టుగా ఆయన కొద్ది క్షణాలపాటు కళ్ళు మూసుకున్నారు. తరువాత నుదురు చిట్లించుకుంటూ ఆకాశంవైపు చూచారు. భవిష్యత్తుకోసం వేసిపెట్టుకున్న ప్రణాళికలు లోపలా, బయటాగూడా కనిపించలేదేమో, నెమ్మదిగా తల పంకిస్తూ "మేష్టరుగారూ! నాకు నమ్మకంవుంది. భగవంతుడేదో దారి చూపించకపోడు" అన్నారు.

కానీ పదేళ్ళతర్వాత ఆనాటి కవిసమ్మేళనంలో శాస్త్రిగారి వాలకాన్ని చూస్తుంటే భగవంతుడాయనకొక దారి చూపివుంటాడని అనిపించడంలేదు. ఒకవేళ చూపించివుంటే అది నడవడానికి అనుకూలమైనదారిగా మాత్రం తోచడంలేదు.

నా ఆలోచనల్లో నేనుండగా ఉన్నట్టుండి సభలో సంచలనం పొడసూపింది. అప్రయత్నంగా నేనుగూడా లేచి నిలబడిపోయాను. ప్రారంభమైనవి పొడిచినుకులే. కానీ మేఘాడంబరాన్నిబట్టిచూస్తే పెద్దగా వానవచ్చేటట్టుంది. వాన రాకడను తెల్పుతూ వీస్తున్న గాలితాకిడికి పైరుకు ప్రేలాడదీసిన విద్యుద్దీపాలు వూగిపోతున్నాయి.

వాన ఉధృతమైపోయి, ఉప్పులు తెంచుకున్నట్లుగా శ్రోతలందరూ ఎక్కడికక్కడ చెల్లాచెదరై పోయేలోగా మైకులోనుంచీ ప్రకటన వినిపించింది.

"అయ్యా, ఒకమనవి! హఠాత్తుగ ఈ కార్యక్రమాన్ని ఇక్కడి నుంచి టౌను హాల్లోకి మార్చవలసి వచ్చినందుకు విచారిస్తున్నాం. దయచేసి సభాసదులందరూ అక్కడికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ప్రార్థన."

కవుల్ని కార్యకర్తల్ని ఇక టౌను హాల్లోకి చేరవేయాలి. కొత్తగా అక్కడ మైకులు బిగించాలి. ఈలోగా శ్రోతలొక్కొక్కరుగా అక్కడికి చేరుకోవాలి. కార్యక్రమం మళ్లీ కొనసాగడానికి కొంత కాలయాపన ఎలాగూ తప్పదు. తీరా కవిసమ్మేళనం పూర్తికావడానికి పదయినా కావచ్చు, పదకొండయినాకావచ్చు. ఆ వేళప్పుడు ఓ స్నేహితుడి యింటికివెళ్ళి తలుపు తట్టడం ఏం బాగుంటుంది? అందుకని నేను టౌనుహాలు దగ్గరికివెళ్ళే ఉద్దేశాన్ని విరమించాను. రామారావును కలుసుకోక తప్పదు కాబట్టి, ఓ రిక్షాను పిలవడం కోసమని వాన జల్లులో తడుస్తూ మూడు రోడ్ల కూడలిలోకి వచ్చేశాను.

అక్కడ బాలాజీ హోటల్ మెట్లపైన నిలబడి గుంపుగావున్న మనుషులవైపు చూస్తూ 'బాబూ! టౌనుహాలుకెలావెళ్లాలో చెబుతారా?' అని ప్రశ్నిస్తున్నారు సుబ్బరాయశాస్త్రిగారు.

ఆ గుంపులో శాస్త్రిగారి గొడవ ఎవరికీ పట్టినట్టులేదు.

దగ్గరగా వెళ్ళి నిల్చున్నాను. 'నమస్కారమండీ!' అంటూ పలకరించాను. దీపకాంతికి చేతినడ్డంగా పెట్టుకుని శాస్త్రిగారు నాపైకి సూదుల్లాంటి చూపులు ప్రసరించారు. అయినా పోలికమాత్రం దొరికినట్టులేదు.

"నేనండీ రాజశేఖరాన్ని! మీరొకసారి మా హైస్కూలుకొచ్చారు...." అన్నాను.

"రాజశేఖరమా! హైస్కూలు కొచ్చానా! అవునవును, బాదావరంలో గదండీ మీరుండడం...." జ్ఞప్తికి తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూ అడిగారు శాస్త్రిగారు.

"బాదావరం గాదండీ! బొమ్మసముద్రం. నేనప్పుడు బొమ్మసముద్రంలో హెడ్మాస్టరుగా వున్నాను...."

లాభంలేకపోయింది. శాస్త్రిగారి స్మృతి

—కొరవ 8 వ పేజీలో

# ఎడగారులో వరి మానుకోవడమే రైతుకు లాభకరం!

శ్రీ ఎం ధన్వంతరరెడ్డి

ధాన్యం ఉత్పత్తుల చరిత్రలో పొట్టి రకాల ప్రవేశం ఒక విప్లవాత్మకమైన మార్పును తెచ్చిపెట్టింది. మనదేశంలోనే కాదు, అంతర్జాతీయంగాకూడా ఈ ప్రభావంవల్ల ధాన్యం ఉత్పత్తులు రికార్డు స్థాయిలో పెరిగాయి. అయితే అదే నిష్పత్తిలో ధరలు పడిపోవటంవల్ల ఈ మార్పు ఇప్పటి రైతాంగ సంక్షోభానికి దారితీసింది.

1978 లో అంతకుక్రితం ఏడాదికంటే 50 లక్షల టన్నుల బియ్యం ఎక్కువగా పండాయని ప్రపంచ ఆహారసమితి అంచనా వేసింది. ఈ పెరుగుదలవల్ల ఏటా బియ్యం దిగుమతి చేసుకొనే ఇండోనేషియా, శ్రీలంక వంటి దేశాలు, సాంప్రదాయకంగా ఎగుమతులు చేయని ఇండియా, జపాన్ వంటి దేశాలలో పంట అవసరానికి మించి పండింది. దీనితో అంతర్జాతీయ ధాన్యం వ్యాపారం బాగా మందగించింది. ఇది వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువగా వుండగలదంటున్నారు;

సాంప్రదాయకంగా ఎగుమతిచేసే దేశాలలో పంటలు హెచ్చుగా పండడం సామాన్యమే. కాని తరుగుదేశాలలోకూడా పంటలు ఎక్కువగా పండడంవల్ల ప్రపంచ ధాన్యం ధరలు వచ్చేకొద్ది నెలలలో ఇంకా దిగజారిపోతాయని, పెరిగే అవకాశం ఎక్కడా కన్పించడంలేదని ప్రపంచ ఆహారసమితి చెప్తున్నది. 1978 తో అంతమైన ఐదు సంవత్సరాలలో చిన్నచిన్న కమతాలుగల చిన్నదేశం జపాను 48 లక్షల టన్నుల ధాన్యం ఎగుమతి చేయగల్గింది. అంటే సంవత్సరానికి ఇంచుమించు పది లక్షల టన్నుల ఎగుమతులన్నమాట. దీనిని బట్టి ప్రపంచరంగంలో ధాన్యం ఉత్పత్తుల స్థాయి ఏ మేరకున్నదీ సులువుగా గ్రహించవచ్చు.

మనదేశం పరిస్థితి దీనికేమీ భిన్నంగా కాదు. నిజాని బియ్యం ఉత్పత్తిలో మన దేశం అద్భుతమైన ప్రగతి సాధించింది. అంతకుముందు సంవత్సరం మన ఉత్పత్తులు 420 లక్షల టన్నులుకాగా, ఈ ఏడా

—కొరవ 8వ పేజీలో


## సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు




ప్రిల్డ్ 20:20

భారతదేశంలో రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ) వారు ప్రప్రథమముగా "ప్రిల్డ్" పద్ధతిలో సంకీర్ణ రసాయనిక ఎరువు సుఫల (ANP) 20 : 20 అను పేరుతో విడుదల చేసినారు. ఈ "ప్రిల్డ్" రసాయనిక 20 : 20 ఎరువు, వారిచే ట్రాంబేలో ఆధునిక పద్ధతిలో క్రొత్తగా నిర్మింపబడిన కార్మాగారములో తయారు చేయబడినది.

ఈ ఎరువు భారత దేశములో
మొట్టమొదటి సారిగా ప్రిల్స్ రూపములో
తయారుచేయ బడుచున్నది.

మొక్కలకు అత్యధికముగాను, త్వరగాను పోషక పదార్థములను అన్ని దశలలోను అందించుటకు ఒకే పరిమాణముగల ప్రిల్స్ రూపములో యుండి, మంచి శక్తివంతముగా తయారు చేయబడుచున్నది, 20:20

ఈ ఎరువు ఆహార పంటలకు వరి.
జొన్న, సజ్జ మరియు పొగాకు, ప్రత్తి మిరప
వాణిజ్య పైరులకు ఉత్తమమైనది

రైతుల ఉత్తమ ఎన్నిక ఆర్.సి.ఎఫ్. వారి ప్రిల్డ్ 20:20

RCF

రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
5-10-173 ఫతేమైదాన్ రోడ్,
హైదరాబాద్-500 004.

# 'అన్నపూర్ణ'ను అందంగా రూపొందిస్తున్నాడు అక్కినేని

అన్నపూర్ణాస్టుడియోస్‌లో కొత్తగా నిర్మించిన నాలుగో ఫ్లోర్‌ను సుప్రసిద్ధ హిందీనటుడు అశోక్‌కుమార్ ప్రారంభోత్సవం జరపడంతో హైదరాబాదు స్టుడియోలలో మరొక ఫ్లోర్ అదనంగా సమకూరింది. హైదరాబాదులో చిత్రనిర్మాణం అభివృద్ధి చెందేదారిలో దీనిని మరొక కిలోమీటరు (మైలు పాతబడిపోయాయి) రాయిగా భావిస్తున్నారు కొందరు. నాగేశ్వర ఎక్కువగా జరిగేఅవకాశం వుందని వక్తలు కొందరు అన్నారు. జితేంద్ర తన సొంతచిత్రాలన్నిటినీ హైదరాబాదులోనే

**'మనస్వి'**

తీస్తానని హామీ యిచ్చారు. హైదరాబాదు అందచందాలనీ, వాతావరణాన్ని పలువిధాల కొనియాడుతూ, హిందీ చిత్రనిర్మాణానికి హిందీలో యిప్పుడు, కొత్త ఫ్లోర్‌లో ప్రారంభమైన 'జ్యోతిబనే జ్వాలా'

హైదరాబాదులో యిప్పుడున్న స్టుడియోలలో యేవిధంగాచూసినా అన్నపూర్ణ ఒక్క టే మరుకుగావుంది. తమిళచిత్రాలూ, హిందీచిత్రాలూ, తెలుగుచిత్రాలూ తయారవుతున్నాయి ఇక్కడ, మద్రాసు వాహినీ స్టుడియోస్‌ను గుర్తుకు తెప్పిస్తోంది ఈ విష

—కొరకు 10వ పేజీలో

# నౌషద్ కు 'సంగీతరత్న' అట!

ఏప్రిలు 10న ప్రపంచ ప్రసిద్ధ సంగీత దర్శకుడు శ్రీ నౌషద్‌కు హైదరాబాదులోని ఒకచిన్న సంస్థ సత్కరించి సంగీత రత్న బిరుదు ప్రదానం చేసింది. దిలీప్ కుమార్, ఆయన తారాసతి సైరాబాను సభకి హాజరయ్యారు. కొందరు మంత్రులు కూడా వచ్చారు. నౌషద్ గోతు తెలిపిన వారికి కొందరికి మాత్రం, ఆయనకి 'సంగీత రత్న' బిరుదు యివ్వడం, సముద్రానికి 'పెద్దచెరువు' అని పిలిచినట్లుందని వ్యాఖ్యానించారు.

* * *

రామారావ్యకుడు లక్ష్మణ్‌గోరే జాన్ 15 నుంచి భాగ్యనగర్ స్టుడియోస్‌లో 'రిక్షావాలా జిందాబాద్' అనే చిత్రాన్ని నిర్మించనున్నారు. దర్శకుడు ఆయనే, హనుమాన్ ప్రసాద్ కథ, దీక్షిత్ స్క్రీన్ ప్లే, ఎడిటింగ్‌తోపాటు సంగీతం కూడా సమకూర్చడం విశేషం.

## సినిమా వార్తలు

### దుక్కిపాటి కొత్తచిత్రం

దొంగరాముడు, తోడికోడళ్ళు, ఇద్దరు మిత్రులు, డాక్టర్ చక్రవర్తి, వెలుగునీడలు వంటి ఉత్తమకుటుంబ గాథా చిత్రాలు ప్రేక్షకులకు అందించిన పదహారణాల తెలుగు నిర్మాత మధుసూదనరావు అన్నపూర్ణా కళానికేతన పతాకంతో నిర్మిస్తున్న, యింకా పేరుపెట్టని చిత్రం, ఈ నెల 28 నుంచి ఔట్‌డోర్ షూటింగుతో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.

ప్రేముల మజిలీ దర్శకుడు, కె మే రాజన్ విన్సెంట్ ఈ చిత్రానికి దర్శకుడు. తమిళ నటుడుగా, గణుతికెక్కిన తెలుగు యువకుడు సుధాకర్, రతీ అగ్నిహోత్రి ప్రధానపాత్రలు ధరిస్తున్నారు. సంభాషణల రచయిత ఆదిరెడ్డి.

### నవశక్తి చిత్రం పేరు 'టైగర్'

ఎన్. టి. రామారావు, రజనీకాంత్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాధా

—కొరకు 10వ పేజీలో



పత్రికా రచయిత వాశిరాజు ప్రకాశం ఇటీవల 'బొమ్మలకొలువు' ప్రారంభించాడు. ప్రారంభోత్సవంలో దర్శకుడు కొమ్మినేని శేషగిరిరావు, టి.వి.ఎస్.రాజు ప్రకాశం, చంద్రమోహన్‌పై క్లాప్‌చేస్తున్న కృష్ణంరాజు.

రావుగారు ప్రభుత్వసహకారంతో, అన్నపూర్ణాస్టుడియోని హైదరాబాదు చిత్రపరిశ్రమ అభివృద్ధిలో భాగంగా పెంచుకుంటూ పోవడం పరిశ్రమకి ఉపయోగపడుతుంది యేదోవిధంగా. ముఖ్యంగా, ఒక ప్రణాళిక ప్రకారం, క్రమశిక్షణతో, భవిష్యదవసరాలను, స్థానిక అవకాశాలను దృష్టిలో పెట్టుకొని స్టుడియోని ఆయన రూపుదిద్దుతున్న తీరు చూడముచ్చటగానేవుంది. అన్నపూర్ణా స్టుడియోస్ ఆవరణలోని ప్రతి మొక్క పెరుగుదలలోనూ ఆయన ప్రత్యేక శ్రద్ధ వహిస్తూవుండడం తరచూ స్టుడియోకివెళ్ళే పాత్రికేయులు గమనిస్తూనేవుంటారు.

జితేంద్ర నిర్మిస్తున్న "జ్యోతిబనే జ్వాలా" అనే హిందీ చిత్రంతో అన్నపూర్ణ నాలుగోఫ్లోర్ రంగప్రవేశం చేసింది. హిందీచిత్రాల నిర్మాణం హైదరాబాదులో శర్చుదృష్ట్యా, సౌకర్యాలదృష్ట్యా హైదరాబాదు ఎంతో అనుకూలంగా వున్నదని అశోక్‌కుమార్‌గారు ఒక సర్టిఫికేటిచ్చారు కూడా.

ఎంతో ఉత్సాహభరితంగా, ఆకాలజనకంగావుంది ఆ ప్రారంభోత్సవ సంరంభం జరిగినప్పటి వాతావరణం. అన్నపూర్ణా స్టుడియోస్ ఎదురువున్న అందమైనలోయ ఆహూతులను అమితంగా ఆకర్షించింది. కారులుకానీ, వ్యానులుకానీ బంజారాహిల్స్ నుంచి అన్నపూర్ణా స్టుడియోకి వెళుతున్నప్పుడు కుడిపైపుచూస్తే కనిపించే నగర దృశ్యం అపురూపంగా వుంటుంది. ఏవిధంగాచూసినా అన్నపూర్ణ, దేశంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో నిర్మింపబడినస్టుడియోలలోఒకటిగా లెక్కలోకివస్తుంది. 'తెలుగుకటకటాలరుద్రయ్య'


## తల్లిదండ్రులకు శుభవార్త!

"నేటి బాలలే రేపటి పౌరులు" క్రమశిక్షణతోకూడిన ఉన్నతమైన విద్యావంతులుగా మీ బిడ్డలను తీర్చిదిద్దే బాధ్యత మా సర్వోదయ కాన్వెంటుకు వదలి మీరు నిశ్చింతగా వుండండి.

జిల్లాలోని యితర ప్రాంతములనుండి వచ్చు విద్యార్థులకొరకై పుష్టికరమైన మంచిభోజనము, టిఫిను, వసతి వగైరా అన్ని సౌకర్యములతో హాస్టలుకూడాయున్నది.

అడ్మిషన్లు ప్రారంభం : 15-5-'79

స్కూలు ప్రారంభం ; 1-6-'79

— వివరములకు —

రొటేరియన్ వొమ్మిన సుబ్రహ్మణ్యం - ప్రెసిడెంటు.

**శ్రీ సర్వోదయ**

**కాన్వెంటు మరియు హాస్టలు**

బారెక్సు - నెల్లూరు



# పనికి ఆహారం పథకం

నిరుద్యోగులకు, చేతినిండా పనిలేని వారికి లాభసాటి అయిన ఉపాధి కల్పించి, సామాజిక ఆస్తులను పెంపొందించే లక్ష్యంతో పనికి ప్రతి ఫలంగా ఆహారం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లో యీపథకాన్ని ముమ్మరంగా అమలుజరుపుతున్నారు. దీనిక్రింద రు. 14 . 55 కోట్లు విలువచేసే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

ఈ కార్యక్రమంక్రింద ఇంతవరకూ 1056 కి. మీ. పొడవున కొత్త రోడ్లు, 3170 కి. మీ. పొడవున మెటల్, కంకర రోడ్ల మరమ్మతులు, 170 పాఠశాల భవనాల నిర్మాణం, 134 నీటి పారుదల వనరుల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపట్టి పూర్తిచేసారు.

వీటివలన 49,392 లక్షల గ్రామిక దినాలమేరకు ఉపాధి కల్పించగలిగారు.

డైరెక్టర్ జెనరల్,

సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

నెం. 48/78-79.

